# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు
- ప్రజాపాలనలో ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి



తాండూరు : ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, జనవరి 5 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరులోని 31, 32, 33 వార్డుల్లో ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీలకు, కులమతాలకతీతంగా నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. ఇందులో ఎవరు నిష్పక్షపాతంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి పనులు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

పూడూరు : ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆరు గ్యారెంటీల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రజాపాలనలో భాగంగా పెద్ద ఉమ్మెంతాల్‌లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు పథకాలు అమలయ్యాయని తెలిపారు. ఆయా పథకాలకై వస్తున్న దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు పంపిణీ చేస్తామన్నారు. పూడూరు మండల పరిధిలో నేటి వరకు 13వేల దరఖాస్తులు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్‌గుప్తా ఉన్నారు.

## పేదల సంక్షేమానికి అభయహస్తం

కొడంగల్ : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేస్తుందని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులతో పాటు మండలంలోని రుద్రారం, పాటుమీదిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం సిద్ధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీల పథకాలను అమలు చేస్తుందని, పథకాలను అందుకునేందుకు అర్హత కలిగిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కదానికి దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తు ఫారాలను పరిశీలించడంలో ఆలస్యంతోపాటు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. ఆసరా పింఛన్, రైతు బంధు అందుకుంటున్న లబ్ధిదారులు అభయహస్తంలో దరఖాస్తు చేసుకోవద్దని, పథకం అందనివారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. సందేహాలుంటే అందుబాటులో ఉండే అధికారుల ద్వారా తెలుసుకోవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, బాలమణి, ఎంపీడీవో పాండు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీవో శ్రీనివాస్, మిషన్ భగరథ ఏఈ హుస్సేన్, రుద్రారం మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.




కొడంగల్ : ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ, అధికారులు

## సద్వినియోగం చేసుకోవాలి

నవాబుపేట : ఐదు గ్యారెంటీలను అమలుజేసేందుకు ప్రభుత్వం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నదని అందరూ సద్వినియోగం చేసుకోవాలని నవాబుపేట మండల స్పెషలాఫీసర్ గోపాల్ తెలిపారు. రేపటితో ప్రభుత్వం నిర్ణయించిన గడువు ముగిసిపోనుందని.. అర్హులైనవారు త్వరగా దరఖాస్తులు తీసుకుని పథకాలను ఎంచుకుని అధికారులకు సమర్పించాలన్నారు. శుక్రవారం పులుమామిడిలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను గోపాల్ పరిశీలించి ప్రజలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ ప్రజలకు దరఖాస్తు ఫారాలు సరైన రీతిలో అందుతున్నాయా.. ఇంకా ఏమైనా ఇబ్బందులున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా అందరికీ సాయం చేసేలా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం చించల్‌పేట గ్రామంలో జరుగుతున్న మహంకాళి జాతరలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు భీమ్‌భరత్. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ తేజస్విని, విమల, ప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటయ్య, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వెంకట్‌రెడ్డి, కొండల్‌యాదవ్, ఎక్బాల్, యాదగిరి, నర్సింహులు, ఎంపీడీవో సుమిత్రమ్మ, సెక్రటరీలు ఉన్నారు.



నవాబుపేట : రసీదు ఇస్తున్న స్పెషలాఫీసర్ గోపాల్, సర్పంచ్ భీమ్‌భరత్



మర్పల్లి : కోటమర్పల్లిలో దరఖాస్తులు సీకరిస్తున్న అధికారులు



పూడూరు : పెద్ద ఉమ్మెంతాల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

## అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

మర్పల్లి : ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ గణేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోటమర్పల్లి, కొత్లాపూర్, నర్సాపూర్ గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజాపాలన అభయహస్తం పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటమర్పల్లిలో మాట్లాడుతూ.. ఎవరైనా దరఖాస్తు చేసుకోనివారు ఉంటే శనివారం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు ఫారాలను అందజేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి అనిత, ఎంపీడీవో రాజమల్లయ్య, ఏపీఎం మధుకర్, ఏపీవో అంజిరెడ్డి, సర్పంచులు విజయలక్ష్మి, ప్రభాకర్, నాయకులు సుభాశ్‌యాదవ్, రవీందర్, కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, ఖలీమొద్దీన్, దివాకర్, రాములుయాదవ్, ఫసియుద్దీన్, పాండునాయక్, జైహింద్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

## అభయహస్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ధారూరు : అర్హులైనవారు ఆభయహస్తానికి దరఖాస్తు చేసుకోవాలని ధారూరు ఎంపీడీవో చెన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధి చింతకుంట, కుమ్మరిపల్లి, హరిదాస్‌పల్లి, మైలారం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నారెడ్డి, తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపీవో షఫీఉల్లా, ఏపీవో సురేశ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ఝాన్సీలక్ష్మి, ఏఈవో సంజీవ్ రాథోడ్, అధికారులు పాల్గొన్నారు.



ధారూరు : దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీవో చెన్నారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

దోమ, జనవరి 5 : వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఏఎస్సై సూర్యనారాయణచారి అన్నారు. మండల పరిధి బాస్‌పల్లి గ్రామ ప్రధాన రహదారిలో ఏఎస్సై పోలీసు సిబ్బందితో కలిసి వాహనదారులతో పాటు ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బైక్‌లు నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయడం నేరమని.. అలా చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరిగినా.. అనుమానితులు సంచరించినా వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పురుషోత్తం, శ్రీనివాస, రంజిత పాల్గొన్నారు.



బాస్‌పల్లిలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

## బోధనలో టీఎల్ఎం ఉపయోగించాలి



సీఆర్‌సీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో రాంరెడ్డి

బొంరాస్‌పేట, జనవరి 5 : తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధించే సమయంలో బోధనోపకరణాలను తప్పక వినియోగించాలని ఎంఈవో రాంరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం దుద్యాలలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఆర్‌సీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ (తొలిమెట్టు) లక్ష్యాలను చేరుకోవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఆర్‌సీ సమావేశంలో జీహెచ్ఎం హరిలాల్, చౌదర్‌పల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీహరిరెడ్డి పలు విషయాలను ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం హెచ్ఎంలు మాడల్ లెస్సన్‌ను ప్రదర్శించారు.

## అర్హులకు పింఛన్లు అందిస్తున్నాం



లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 5 : అర్హులకు పింఛన్లు అందిస్తున్నామని కులకచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కులకచర్లలోని పోస్టాఫీసులో వేలుముద్రలు మ్యాచ్ కాని పింఛన్‌దారులకు పింఛన్లను పోస్టు మ్యాన్ సురేశ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉండి వేలిముద్రలు మ్యాచ్‌కాని పింఛన్‌దారులకు పోస్టాఫీసు నుంచి ఫింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ వెంకటయ్య పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అక్షతలు పంపిణీ

కులకచర్ల, జనవరి 5 : ఈ నెల 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభం సందర్భంగా ఆయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షతలు ప్రతి ఒక్కరూ వేసుకొని శ్రీరాముని ఆశీర్వాదం తీసుకోవాలని కులకచర్ల సర్పంచ్ సౌమ్య, కులకచర్ల అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శుక్రవారం కులకచర్లలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షతలు పంపిణీ చేశారు.



సర్పంచ్ సౌమ్య అక్షతలు అందజేస్తున్న మండల హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

## 8న పరిగి మండల సర్వసభ్య సమావేశం

పరిగి, జనవరి 5 : పరిగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 8న జరుగుతుందని ఎంపీడీవో శేషగిరిశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ కరణం అరవిందరావు అధ్యక్షతన జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండల ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కో–ఆప్షన్ సభ్యులు, మండల, డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.